# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 22 ఏప్రిల్, 2026 | పేజీలు : 08


## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/తొర్రూరు:** రోజు రోజుకి పెరుగుతున్న ఎండల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వివిధ పనుల నిమిత్తం తొర్రూరుకు వచ్చే ప్రయాణికులు, బాటసారుల దాహార్తి తీర్చేందుకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో విశ్రాంతి భవనం ముందు చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజలకు తాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ చలి వేంద్రాన్ని ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో ఆత్మ బలిదానాల వాల్లే తెలంగాణ

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** సకలజనుల పోరాటంలో ఎందరో ఆత్మ బలిదానాల వల్ల తెలంగాణ వచ్చిందని, వచ్చిన తెలంగాణ కల్వకుంట్ల కుటుంబ పాలైందని, ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అడ్డుపెట్టుకొని కోట్ల ఆస్తులు కూడబెట్టుకున్నారని, కెసిఆర్ కుటుంబాన్ని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారిని విమర్శించారు. నేను అవినీతికి అక్రమాలకు దూరంగా ఉన్నాను .కాబట్టి 35 సంవత్సరాలుగా , రాజకీయాల్లో కొనసాగుతున్నానని, గతంలో తప్పుడు పనులు చేసి తలవంపులు తీసుకువచ్చి వారు ఇప్పుడు చాలా మాట్లాడుతుందన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు నియోజకవర్గ ప్రజలు గర్వపడే విధంగా, నా పని తీరు అలాగా ఉంటుందని వారు ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని నవాబుపేట గ్రామంలో, ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన, ధాన్యం కొనుగోలు కేంద్రం, ముదిరాజుల కమ్యూనిటీ భవనానికి, శంకుస్థాపన, నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవం, 15 లక్షలతో, నిర్మించిన, సిసి రోడ్డును ప్రారంభం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కడియం శ్రీహరి అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం లోని లింగాల ఘణపురం మండలానికి సాగునీరు అందించే సంకల్పంతో దేవాదుల కాలువకు మరమ్మతులు చేపట్టి జీడికాలు చెరువు నిండి రామచంద్రస్వామి కాళ్లు కడిగే అదృష్టం కలిగినందుకు నా అదృష్టంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. స్టేషన్ఘన్పూర్ రిజర్వాయర్ నుండి నేరుగా నవాబుపేట రిజర్వాయర్ కు గోదావరి నీళ్ల తేవడం నాకు సంతోషంగా ఉందన్నారు. లింగాల ఘణపురం మండలానికి ఎండాకాలం వచ్చిందంటే, త్రాగునీరు దొరికే ప్రసక్తే ఉండేదని, గోదారి జలాలతో, ప్రజల సుఖ సంతోషాలతో జీవిస్తున్న అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం పేదలకు ఉపయోగపడుతుందని, ఇందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాల కోసం 200 యూనిట్ల విద్యుత్ సరఫరా, రేషన్ షాపుల ద్వారా, ప్రతి కుటుంబానికి సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాలతో, సంక్షేమ పథకాలు ముందుకు సాగే విధంగా, ప్రభుత్వ ముందు నడుస్తుందని వారు వివరించారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం, అభివృద్ధి చేసే లక్ష్యంతో, నీతి నిజాయితీతో, అక్రమాలు జరగకుండా, నేను ముందుకు సాగుతున్నానని, నేను అవినీతికి పాల్పడాలని, నిజాయితీతో ఉన్నప్పుడే, ప్రజలు నన్ను ముందుకు సాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, సర్పంచులు బూడిద సదానందం, పొన్నాల బుచ్చయ్య, జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి శివకుమార్, మాజీ జెడ్పిటిసి, గుడి వంశీధర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ నీలం మోహన్, జీడికల్ దేవస్థాన చైర్మన్ మూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భీమరాజ్, గండి శీను, గండి దశరథ, బొల్లంపల్లి నాగేందర్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న, జొన్న ధాన్యాన్ని
# షరతులు లేకుండా కొనుగోలు చేయాలి




### సిపిఐ రాష్ట సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్

**ప్రజాపక్షం/గార్ల :** రైతులు పండించిన మొక్కజొన్న జొన్న దాన్యాన్ని ఎలాంటి షరతులు విదించకుండా రాష్ట ప్రభుత్వం మే కొనుగోలు చేయాలని సిపిఐ రాష్ట సమితి సభ్యుడు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్‌చేసారు. గార్ల మండలంలోని సీతంపేట గ్రామంలో రైతులు ఆరబెట్టిన మొక్కజొన్న దాన్యాన్ని సిపిఐ మండల సమితి ఆద్వర్యంలో సిపిఐ మండల కార్యదర్శి జాంపాల వెంకన్న తొ కలిసి కట్టెబోయిన శ్రీనివాస్ మంగళవారం నాడు సందర్శించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండల పరిదిలో సరైన సాగునీరు నిల్వలు లేకపోవడంవతో అధికశాతం రైతాంగం తక్కువ నీటితో పండించే మొక్కజొన్న జొన్న పంటల సాగును ఎంచుకున్నారని, రైతులకు పంటల సాగుకు అనుకూలంగా నీరు అధించడంలో విఫలమైన ప్రభుత్వం, పంట కొనుగోలు విశయంలో ఎకరాకు 26 కింటాలే ప్రభుత్వం కొనుగొలు చేస్తుందని శరతులు పెట్టడం రైతాంగాన్ని వంచించి నిరాశకు గురిచేయడమే నని ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల మొత్తానికి ఒకే ఒక్క కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదనవ్యక్తంచేశారు. మండలంలో ఎక్కువ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి శరతులు, నిభందనలు పెట్టకుండా మొక్కజొన్న ద్యాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో రైతులు ఉపెందర్, పుల్లారావు, వీరన్న, వెంకన్న, ఐలయ్య, పాల్గోన్నారు.

## జెఇఇ మెయిన్స్ ఫలితాలలో
# శివాని విశ్వరూపం

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** ప్రతిభావంతులైన విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం అందరికి సాధ్యమే. కానీ సాధారణ విద్యార్థులను ర్యాంకర్లుగా తీర్చిదిద్దడం శివానికే సాధ్యం. సోమవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ సెషన్ II, 2026 ఫలితాలలో శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి విజయ దుందుభి మోగించారు. ఈ ఫలితాలలో ఎం. సంతోష్ 3335,బి.దేవదాస్ 4706,బి.గణేష్ 8216,ఎన్.సాయికుమార్ 8292, జి. వెంకీ 9000,జే.ఐశ్వర్య 10583,ఎల్.రోహిత్ 10991,బి.సిద్దార్థ 11868,జె.చరణ్ 13389,జె.బాలక్రిష్ణ 13607,బి.నితిన్ 13628,బి.నవీన్ 15281,వి.రోహిత్ 15356,ఎం.జాన్సి 15688 ర్యాంకు సాధించారు. గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఫలితాలను సాధిస్తూ నేడు ప్రకటించిన జేఈఈ మెయిన్స్ సెషన్ II 2026 ఫలితాలలో మరోసారి చరిత్రను తిరగరాస్తూ 168 మందికి గాను 124 మంది జేఈఈ అడ్వాన్స్‌డ్ కు అర్హత సాధించిన శివాని విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ టి. స్వామి, ప్రిన్సిపల్స్ జి. సురేందర్ రెడ్డి, వి. చంద్రమోహన్, డైరెక్టర్లు టి. రాజు, ఎన్. రమేష్, ఏ. మురళీధర్, వి. సురేష్, ఎస్. సంతోష్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ విజయానికి సహకరించిన కళాశాల అధ్యాపకులకు, విద్యార్థుల తల్లితండ్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేసారు.





# రాజకీయ శక్తిగా కవితక్క పార్టీ..

**ప్రజాపక్షం /నడికూడ :** ఉమ్మడి పరకాల నియోజకవర్గంలో నడికూడ మండలి కూడలిలో ఈ నెల 25న కల్వకుంట్ల కవితక్క కొత్త రాజకీయ శక్తిగా పార్టీని పెట్టే సందర్భంగా అమరుల ఆశయ సాధన కోసం సర్వోదయ తెలంగాణ వికాసం కోసం కొత్త రాజకీయ శక్తిగా కవితక్క పార్టీని ఏర్పాటు చేస్తున్న సందర్భంగా తెలంగాణ జాగృతి నాయకులు దండు సుధాకర్ పోస్టర్ విడుదల చేశారు.ఈ సందర్భంగా దండు సుధాకర్ మాట్లాడుతూ కవితక్క ఏర్పాటు చేసే పార్టీ పేద బడుగు బలహీన వర్గ ప్రజల ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీల ప్రజల బాగు కోసం ఉంటుందని అమరుల త్యాగం వల్ల ఏర్పడిన రాష్ట్రంలో వారి ఆశయాలను నెరవేర్చడానికి మహిళలకి,యువతి యువకులకు ప్రత్యేయక రాజకీయ అవకాశాలు కల్పించడంలో ముందు ఉంటుందని తెలియ చేశారు.ఈ నెల 25న సభ వేదిక మేడ్చల్ జిల్లా మునీరాబాద్,ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెంబర్ 6 అద్వయ కన్వెన్షన్ లో కొత్త రాజకీయ శక్తిగా ఏర్పాటు చేస్తున్న ఈ సభకి ఉమ్మడి పరకాల నుండి వేలాదిగా ప్రజలు తరలి వచ్చి సభను విజయవంతం చెయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, చుక్క ప్రభాస్, మంతేపూర్ మధుకర్, చందు, సింహాద్రి, సుదయ్య, కొమురయ్య, పవన్, కవితక్క అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత మహోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని లోక్యతండ గ్రామంలో సోమవారం సాయంత్రం దుర్గామాత మహోత్సవ వేడుకలను గ్రామస్తులు ఘనంగా భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా అమ్మవారికి మొక్కులు సమర్పించుకోవడం జరిగింది.ఈసందర్భంగా గ్రామసర్పంచ్ మురావత్ సాంబయ్య,మాజీసర్పంచ్ మురావత్ అనురాధ లింగం మాట్లాడుతూ గ్రామంలో చిన్నా పెద్ద అందరు సుఖశాంతులతో తులతూగుతూ పాడి పంటలతో కలకాలం జీవించాలని అలాగే లోక్యతండ గ్రామంలో అభివృద్ధి పనులు శరవేంగా జరుగాలని కోరుకోవడం జరిగింది కార్యక్రమంలో సర్పంచ్ మురావత్ సాంబయ్య,మాజీసర్పంచ్ అనురాధ లింగం,మాజీఉపసర్పంచ్ మురావత్ లలిత రమేష్,గ్రామస్తులు లకావత్ రవి,మురావత్ రాజు,శ్రీను,సుమన్,కొమురెల్లి,రాజు పూజారులు తదితరులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ డిపిఆర్ఓ ప్రేమలతకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి(డిపిఆర్ఓ)గా అదనపు బాధ్యతలు చేపట్టిన భావండ్లపల్లి ప్రేమలతను మంగళవారం పలువురు బహుజన సంఘాల నాయకులు వరంగల్ డిపిఆర్ఓ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భీమ్ మిషన్ ఐడియాలజీ హన్మకొండ జిల్లా కన్వీనర్ దండు మోహన్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ బండి అశోక్, మాల సంఘాల జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ పోసుగంటి లక్ష్మీ నారాయణ, కోకన్వీనర్లు వంగేటి రాజమౌళి, దండ్రే సదానందం, పోతుల కొమ్మాలు, దండ్రే శ్రీనివాస్, సదువాల సారంగపాణి, దార నర్సయ్య, శేషాద్రి నాగులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులు చేస్తామన్న మాట నీటి మూటేనా..?



**ప్రజాపక్షం/హనుమకొండ:** రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతో కొనసాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తానన్న మాట నీటి మూటేనా అని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి ప్రశ్నించారు. బుధవారం హనుమకొండ కుమార్ పెల్లిలో పొదుపు మహిళా సంఘ సమావేశము టి. లత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జ్యోతి హాజరై మాట్లాడుతూ పావులా వడ్డీ రుణాలు ఇప్పటికీ మంజూరు కాలేదని, అభయహస్త పథకం అటుకెక్కిందని, ఉపముఖ్యమంత్రి భట్టి మాట నీటి మూటగా మిగిలిపోయిందని ధ్వజమెత్తారు. డబ్బులు విడుదల చేస్తున్నట్లు చెక్కు పట్టుకుని మీడియా ముందు ఫోటోకు ఫోజులు కొట్టిన ప్రభుత్వం ఆచరణలో పావలా వడ్డీ రుణాలు మంజూరు చేయలేదని, వెంటనే మంజూరు చేసి మహిళల ఆర్థిక అభివృద్ధికి దోహదపడాలని డిమాండ్ చేశారు. గత పాలకవర్గాలు అభయహస్తం పేరుతో మహిళల నుండి బ్యాంకుల్లో డబ్బు జమచేయించుకున్నారని, ఇప్పటికే అది ఎటు పోయిందో తెలియడం లేదని వాపోయారు. మహాలక్ష్మి పథకం పేరుతో ఉచిత బస్సు పెట్టాము ఊరేగండి అన్నట్టు ఉన్నది తప్ప మహిళలు ఆర్థికంగా, సాంఘికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందడానికి నిర్దిష్ట చర్యలు తీసుకోవడం లేదని నేదునూరి జ్యోతి తెలిపారు. విద్యార్థినిలకు స్కూటీలు మహిళ పెళ్లికి తులం బంగారం, వితంతు పెన్షన్లు రెండింతలు చేస్తానన్న మాట నిలబెట్టుకోవాలని, లేనిచో ప్రజల తిరుగుబాటు చూడవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కె. అమల, కళ్యాణి, శ్రీదేవి, లావణ్య, రజని, స్వప్న, రాజేశ్వరి, సూరమ్మ, ఆసియా, పాహిమా తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతలోనూ విద్యుత్ ఇంజనీర్లు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తును అందించడమే కాకుండా, సామాజిక బాధ్యతలోనూ విద్యుత్ ఉద్యోగులు ముందుంటారని టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి కొనియాడారు. మంగళవారం హన్మకొండలోని నక్కలగుట్టలోని విద్యుత్ భవన్ కార్పొరేట్ కార్యాలయ ముందు తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ వేసవి తాపంతో ఇబ్బంది పడే బాటసారుల దాహార్తిని తీర్చడానికి తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రతి ఏటా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి తమ వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సీఎండీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. గృహాలకు వెలుగులు పంచడమే కాకుండా సామాజిక బాధ్యతలో భాగంగా అందరి పేదలు, దివ్యాంగులు, అనాథల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు వి. మోహన్ రావు,టి. మధుసూదన్, చీఫ్ ఇంజనీర్లు కె. తిరుమల్ రావు, రాజు చౌహాన్, వెంకట రమణ , పాల్గొన్నారు. అలాగే హన్మకొండ, వరంగల్ ఎస్.ఈ.డిప్యూటీ జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్ , హన్మకొండ జిల్లా కార్యదర్శి వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించండి




**ప్రజాపక్షం/వెంకటాపూర్:** మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.రాధిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలనే దృఢ సంకల్పంతో ఏప్రిల్ 23 నుంచి ప్రభుత్వ పాఠశాలలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవులను ప్రకటించిందనదున వచ్చే విద్యా సంవత్సరం జూన్ నుంచి జరిగే కార్యక్రమంలో భాగంగా ఈరోజు విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలే ముద్దు, ప్రైవేట్ పాఠశాలలు వద్దు, డబ్బులు ఎందుకు దండగా ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, మన ఊరు మనబడి,బడి మనదే బాధ్యత మనదే అనే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. వివిధ కుల సంఘ నాయకులు, విద్యా అభిమానులు, ఆలోచన చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని అర్హతలు ఉన్నా ఉపాధ్యాయులు సకల సౌకర్యాలు ఉన్నందున ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థుల యొక్క భవిష్యత్తు బాగుండాలనే సంకల్పంతో విద్యార్థులందరూ సర్వతో ముఖాభివృద్ధి చెందడానికి ప్రభుత్వ పాఠశాలలు ఉపయోగపడతాయని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు డి.కిరణ్ కుమార్,ఫెరోజ్,సీఆర్పీ కుమార్ పాద్య విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ధరిత్రిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మన భూమి మన జీవనానికి ఆధారం. గాలి, నీరు, ఆహారం వంటి ప్రాథమిక అవసరాలన్నీ భూమి నుంచే లభిస్తాయని, అయితే మన నిర్లక్ష్య చర్యల వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోందని,వాతావరణ మార్పులు, కాలుష్యం, అడవుల నాశనం వంటి సమస్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, ఈ పరిస్థితుల్లో భూమిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రముఖ సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. బుధవారం ధరిత్రి దినోత్సవం సందర్భంగా వారు చేస్తున్న కార్యక్రమాలు వివరిస్తూ ఆయన మాట్లాడారు, వివిధ స్వచ్ఛందలతో సంస్థలతో కలిసి రేపు ఉదయం అవగాహన కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మాట్లాడారు.ధరిత్రి దినోత్సవం మనకు ప్రకృతి విలువను గుర్తు చేసే ఒక ముఖ్యమైన రోజు అని, ఈ సందర్భంగా మనం కొన్ని మంచి అలవాట్లు అలవరచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దాన్ని సంరక్షించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పునర్వినియోగ సంచులను ఉపయోగించాలని, నీటిని వృథా చేయకుండా అవసరానికి మాత్రమే వినియోగించాలన్నారు. అడవులను సంరక్షించడం, నదులు, చెరువులను కాలుష్యం కాకుండా కాపాడడం కూడా మన బాధ్యతలో భాగమేనని,ప్రకృతి వనరులను బాధ్యతగా వినియోగించడం, పర్యావరణంపై అవగాహను కుటుంబం మరియు సమాజంలో పెంపొందించడం చాలా అవసరం అన్నారు. దాన్ని కాపాడటం మనందరి కర్తవ్యమే కాదు మన బాధ్యత కూడా అని శ్రీనివాస్ గుర్తు చేశారు.

# ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** గిరిజన సంక్షేమ శాఖ తెలంగాణ ప్రభుత్వం 2026–27 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం కింద 3, 5, 8వ తరగతి నందు ప్రవేశానికి దరఖాస్తులు జారీ చేయడం జరిగిందని కావున జిల్లాలోని గిరిజనుల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏటూరునాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఈ దరఖాస్తులు జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయం హన్మకొండలో 22వ తేదీ నుంచి 29 వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ దరఖాస్తులను పరిశీలించి డ్రా తీయబడునన్నారు.

# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/పర్వతగిరి :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని రావూర్, అన్నారం గ్రామాల్లో ఐకేపీ మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, రైతులు తప్పనిసరిగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధరను పొందాలని సూచించారు. రైతును రాజుగా నిలబెట్టడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ప్రతి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఐకేపీ సభ్యులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కెజిబివి పాఠశాలలో హెచ్‌పివి వ్యాక్సినేషన్

**ప్రజాపక్షం/ఆత్మకూరు:** ఆత్మకూర్ మండలకేంద్రంలోని కేజీబీవీ పాఠశాల యందు మంగళవారం హెచ్‌పివి వాక్సినేషన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి స్పందన మాట్లాడుతూ 14 సంవత్సరములు నిండిన బాలికలకు గర్భాశయ ముఖద్వారా కాన్సర్ రాకుండా వాక్సిన్ వేయడానికి పిల్లల తల్లిదండ్రుల అంగీకారంతో వాక్సినేషన్ వేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ వాసవి, అశ్విని ఏఎన్ఎం, ఆశాలు, టీచర్స్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 25న భద్రకాళి దేవస్థానంలో మున్నూరు కాపుల పూజలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** ఈ నెల 25న శనివారం ఉదయం 9 గంటలకు శ్రీ భద్రకాళి దేవస్థానం నందు భద్రకాళి దేవాలయం బ్రహ్మోత్సవాలు నిర్వహించబడుచున్నదని, అందులో భాగంగా మున్నూరు కాపులకు శనివారం చందనోత్సవం, గంధోత్సవం నిర్వహించాలని చెప్పి దేవాలయం అర్చకులు తెలియజేశారని మున్నూరు కాపు సంఘం నాయకులు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, కావున ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి మునురుకాపు గౌరవ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళా మణులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని మన మున్నూరు కాపు సత్తా చాటాలని చెప్పి తెలియజేస్తున్నామని కోరారు. ఆహ్వానం పలికిన వారిలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కటకం పెంటయ్య, కనుకుంట్ల రవికుమార్, పాటి శ్రీనివాస్, మందాటి మహేందర్, పెరుకారి శ్రీధర్, పూజారి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# నర్సిరెడ్డి సన్మానించిన, టిడిపి పార్టీ మండల నాయకులు

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని నాగారం గ్రామానికి చెందిన, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వృకోదర్ రెడ్డి, మండల కేంద్రానికి చెందిన, తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మోత్కు పల్లి చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధిగా, ప్రస్తుతం (టీటీడీ) బోర్డు మెంబర్ గా, హైదరాబాదులోని తెలుగుదేశం పార్టీ ట్రస్ట్ భవనంలో, నర్సిరెడ్డిని మర్యాదపూర్వ కలిసి, వారిని శాలలతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, వృకోదర్ రెడ్డి మాట్లాడుతూ, నర్సిరెడ్డికి, జాతీయ స్థాయిలో పదవి బాధ్యతలను, ఇచ్చినందుకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, లింగాల గణపురం తెలుగుదేశం పార్టీ తరపున వారు కృతజ్ఞతలు తెలిపారు.

## గౌడ కులస్తుల ఐదు రోజుల వేడుకలు ప్రారంభం

**ప్రజాపక్షం / నెక్కొండ :** నెక్కొండ మండలంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ఈ నెల 24 నుంచి 28 వరకు ఐదు రోజుల పాటు జరిగే సంప్రదాయ కార్యక్రమాలకు విస్తృత ఏర్పాట్లు పూర్తయ్యాయి. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పుతూ భక్తి శ్రద్ధలతో ఈ ఉత్సవాలను నిర్వహించనున్నారు. కార్యక్రమాల వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 24న శుక్రవారం రోజున పట్నం కట్టడం, మంగళహారతులతో వేడుకలు ప్రారంభం కానున్నాయి. 25న శనివారం గ్రామ దేవతల పూజలు నిర్వహించి, సాయంత్రం 7 గంటలకు తోరణాలు, భాగోతం కార్యక్రమాలు జరుగుతాయి. 26న ఆదివారం ఉదయం 8.10 గంటలకు జలబిందెల కార్యక్రమం నిర్వహించనున్నారు. 27న సోమవారం కంఠమహేశ్వర స్వామి శ్రీంబ దేవి కళ్యాణం రాత్రి పది గంటల 05 నిమిషాలకు ఉత్తరా నక్షత్ర యుక్త ధనుర్ లగ్న ముహూర్తము నిర్వహించడం జరుగుతుంది. అంతకుముందు సాయంత్రం 4.30 గంటలకు బోనాలు ఘనంగా నిర్వహించనున్నారు. 28న మంగళవారం బలిదానం కార్యక్రమంతో వేడుకలు ముగుస్తాయి. ఈ సందర్భంగా గౌడ సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. భక్తి, ఐక్యతను ప్రతిబింబించే ఈ ఉత్సవాలు సాంప్రదాయ వైభవాన్ని చాటుతాయని తెలిపారు.

## పర్యావరణ జనగణన శిక్షకులకు అవగాహన

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మొదటి దశ జనగణన శిక్షకులకు పర్యావరణ పరిరక్షణపై ఎన్‌జిసి ఉపాధ్యాయులు మడ్క మధు ,ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.మంగళవారం మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జనగణన మొదటి దశ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యక్రమాలకు దూర ప్రాంతాల నుండి వచ్చే ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఇటీవల నిరంతరంగా వాడుతున్న ప్లాస్టిక్ పేట్లు,గ్లాసుల వినియోగం వల్ల వచ్చే అనర్థాలను అరికట్టే విధంగా ప్రత్యేక శ్రద్ధతో రిటైర్డ్ ఉపాధ్యాయుడు మాణక్యం శంకరయ్య కుమారుడు కీర్తిశేషుడు శశికాంత్ జ్ఞాపకార్థం విరాళంగా అందించిన స్టీల్ ప్లేట్లను పాధ్యాయులు మడ్క మధు,ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శిక్షకులకు అందజేసారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ ప్లేట్ల వినియోగంతో దీర్ఘకాలిక రోగాలబారిన పడతారని అన్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా ఆరోగ్య సమస్యలు ఏర్పడి వివిధ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే ప్లాస్టిక్ ను వాడరాదని సూచించారు.ఈ సందర్భంగా మహాదేవపూర్ కేంద్రంగా ప్లేట్ బ్యాంక్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ మేరకు 2 వేల స్టీల ప్లేట్లు అందుబాటులోకి తీసుకొచ్చే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు.ఎలాంటి కార్యక్రమం జరిగినా ప్లేట్ బ్యాంక్ నుండి తీసుకుని కార్యక్రమం పూర్తయ్యాక భద్ర పర్చడానిక ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ హసీనా బానో అక్బర్‌ఖాన్ పాల్గొని 5 వేల రూపాయలు విరాళంగా అందించారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ట్రైనర్ బిల్ల రఘునాథ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు




**ప్రజాపక్షం /సంగెం:** గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని, వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సంగెం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ముఖ్య అతిథిగా పాల్గొని దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో పారిశుద్ధ్యం, త్రాగునీరు, వీధి లైట్ల నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గ్రామాల్లో నీటి వృధాను అరికట్టాలని, నీటిని పొదుపుగా వాడుతామని ప్రజలచేత ప్రతిజ్ఞ చేయించాలని తెలిపారు. గ్రామ అభివృద్ధికి వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

**అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం**

గ్రామాల్లో గుడుంబా తయారీ, విక్రయాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం, ఇతర అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడ జరిగినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. రేషన్ షాపుల ద్వారా పేదలకు బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ), ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎంపీఓ, జీపీఓ, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి సమ్మెను నివారించాలి




**ప్రజాపక్షం / వరంగల్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల డిమాండ్స్ ను పరిష్కరించేందుకు ఆర్టీసీ జేఏసీతో చర్చలు జరిపి సమ్మెను నివారింపజేయాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు తమ డిమాండ్స్ సాధనకై మేనేజ్మెంట్ కు, ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన స్పందించకపోవడం శోచనీయమన్నారు. శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను రెండున్నరేళ్ళు కావస్తున్నా అమలు జరపకుండా నిర్లక్ష్యం చేయడమే సమ్మెకు పిలుపునివ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని, పిఆర్సీ బకాయిలు చెల్లిస్తామని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని వసతులు సదుపాయాలు కలిగిస్తామని, ఆర్టీసీ యూనియన్లను పునరుద్ధిస్తామ ని చేసిన మొదలైన వాగ్దానాలను అమలు జరపాలని అనేకసార్లు రవాణా శాఖ మాత్యులకు ఆర్టీసీ మేనేజ్మెంట్ కు మొరపెట్టుకున్న ఎలాంటి చర్యలు తీసుకోనందున ఆర్టీసీ జా యింట్ యాక్షన్ కమిటీ సమ్మెకు నోటీసు ఇచ్చిన వారిని చర్చలకు పిలిచి సంప్రదింపులు జరిపి సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం పూనుకోకపోవడం కార్మికుల ఎడల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని తెలియజేస్తున్నదన్నారు. ఆర్టీసీ లాభాల బాటలో ఉందని ఒకవైపు చెబుతూనే అందుకు కారకులైన కార్మికుల సమస్యలను పట్టించుకోకపోవడం దుర్మార్గంగా ఉందన్నారు. 18,000 మంది ఉద్యోగులు రిటైర్ అయిన రిక్రూట్మెంట్ లేకపోవడం, కార్మికులపై అదనపు పని భారాన్ని మోపడం, యాజమాన్యపు వేధింపులతో కార్మికులు పడుతున్న బాధలు వర్ణణాతీతమన్నారు. ప్రతిరోజు లక్షలాదిమంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్న ఆర్టీసీ కార్మికుల ఎడల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి సహించరానిదన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఓడ ఎక్కేదాకా ఓడ మల్లన్న ఓడ దిగినంక బోడి మల్లన్న అన్న చందంగా ఉందన్నారు. ఆర్టీసీ కార్మికుల న్యాయ సమ్మతమైన సమ్మెకు అన్ని ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు సంపూర్ణ మద్దతు, సంఘీభావాన్ని ప్రకటించాలన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్టీసీ జేఏసీ తో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్స్ అంగీకరించి సమ్మెను నివారించాలని లేనిచో సమ్మె ఉధృతం అయితే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని వెంకట్రాములు హెచ్చరించారు.

## గుండ్రపల్లిలో 11 కేవీ విద్యుత్ వైర్ తెగిపడి భారీ అగ్నిప్రమాదం



**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో మంగళవారం ఉదయం తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గ్రామ పరిధిలో ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్ ఒక్కసారిగా తెగిపడి పొలాలపై పడటంతో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఎండకాలం కావడంతో పొలాల్లో ఎండిపోయిన గడ్డి, పంట అవశేషాలు ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. స్థానికులు గమనించి వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా, వారు ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే అప్పటికే కొంత వ్యవసాయ భూమి దగ్ధమై నష్టపోయినట్లు సమాచారం. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తరచూ పాడైపోతున్న వైర్లు, నిర్వహణ లోపాలపై పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి, నష్టపరిహారం కల్పించాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు



**ప్రజాపక్షం/రాయపరి :** క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సర్పంచ్ రాపాక పద్మబ్రహ్మచారి అన్నారు. మంగళవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులను అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు కేవలం శరీర దృఢత్వానికే కాకుండా మానసిక ఒత్తిడిని జయించేందుకు తోడ్పడుతాయి అని అన్నారు. చదువుతోపాటు ఆటలలో కూడా ప్రతిభను కనపరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:** ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని కలగి ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని మైలారం గ్రామ పరిధిలోని చక్రు తండాలో దుర్గమ్మ పండుగ ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ భక్తితోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, దేవరుప్పుల మండల పార్టీ నాయకులు ఏలే సుందర్,లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,పసునూరి శ్రీనివాస్, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, బిక్షపతి, గుగులోత్ చందు నాయక్, వినోద్ నాయక్,తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రేస్ పార్టీలో చేరిన బిజెపి సర్పంచ్

**ప్రజాపక్షం / నల్లబెల్లి:** ,గ్రామాభివృద్ధిని చేసుకోవాలనే లక్ష్యంతోనే వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని రంగాపూర్ గ్రామ సర్పంచు ఓరుగంటి మాధురిరాజుల ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రేస్ పార్టీలో చేరారు . మంగళవారం నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి సమక్షంలో నందిగామ గ్రామానికి చెందిన కురుమసంఘం సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అకర్షితులై కాంగ్రేస్ పార్టీలో చేరినట్లు మండల పార్టీ అధ్యక్షుడు మాలోతు చరన్‌సింగ్ తెలిపారు . ఈ సందర్భంగా నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలనుకంటికి రెప్పాల కాపాడుకుంటుందని రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలను అదుకునేందుకు అనేక సంక్షేమ పథకాలను తీసుకు వస్తుందని చెప్పారు . ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజురి చేసేందుకు కృషి చేస్తామన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు మాలోతు రమేష్ ,నందిగామ సర్పంచు భాస్కర్ ,గ్రామ పారీ అధ్యక్షులు ,జంగిలి మోహన్ ,బత్తిని మహేష్ ,జిల్లా మునీంధర్ ,ఎరుకల నరేష్ ,డ్యాగల కృష్ణ ,మాధవచారి తదితరులు పాల్గోన్నారు .

## నీరు పేద ప్రజల కల సాకారం



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ఏటూరునాగారం మండలం కేంద్రం లోని రోహిరూ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి మంగళవారం ఘనంగా గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన ఇండ్లలో పాలు పొంగించుకుని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు సొంత ఇల్లు నిర్మాణం ఒక కలగా ఉండేదని, అది నేడు ఇంటి నిర్మాణం పూర్తి చేయడం తో కల సాకారం కావడం ఆనందం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి గూడునీడ కల్పించిన మంత్రి ధనసరి అనసూయ (డాక్టర్ సీతక్క) కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పేదల కలలను నిజం చేసింది కాంగ్రెస్ పార్టీ అంటూ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ సోదరి రామయ్య, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొండగొర్ల పోచయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డోంగిరి మధుబాబు పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు గజ్జల అంకుల్, సోదరి దుర్గారావు, జిమిడా రవి, జోడే నర్సయ్య, పగిడి నర్సయ్య, కారోబార్ శంకర్, ఆకుదారి రమేష్, డోంగిరి రాంబాబు, గట్టయ్య, వరలక్ష్మి . ఇంటి యజమాని తల్లాడి పగిడయ్య, కమల, తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగి, స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన పొందింది.

## నాయి బ్రాహ్మణ మండల కమిటీ ఏర్పాటు

**ప్రజాపక్షం/వాజేడు:**నాయి బ్రాహ్మణ సేవా సంఘ వాజేడు మండలం చెరుకూరు గ్రామంలో సోమవారం జరిగిన సమావేశంలో నూతన మండల కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా హాజరైన ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు జంపాల రవీందర్ అధ్యక్షతన కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సిరిమర్తి మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా ముక్కెర రాజశేఖర్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సంఘ కార్యక్రమాలు, సమాజ సేవలు,సభ్యుల అభిన్నత పెంపొందించే విషయాలపై చర్చించారు. సిరిమర్తి మల్లికార్జున్ మాట్లాడుతూ, సంఘ లక్ష్యాల సాధనకు అందరూ కలిసి పనిచేయాలి. సమాజంలోమన సేవలు గుర్తించబడేలా కృషి చేయాలని తెలిపారు. సభ్యులు కొత్త కార్యవర్గానికి అభినందాలు తెలిపారు. ఈ కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా బద్దెల సత్యనారాయణ, కోశాధికారిగా బద్దెల శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా శ్రీరాముల అరుణ్ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

## శనగకుంట గ్రామాన్ని అభివృద్ధి చెయ్యాలి

**ప్రజాపక్షం/మంగపేట :**ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు గ్రామపంచాయతీ లో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి విచ్చేసిన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ను జిల్లా కలెక్టర్ ను కలిసి నరసింహసాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఆదివాసి గిరిజన గ్రామమైన శనగకుంట గ్రామానికి సిసి రోడ్లు డ్రైనేజీలు స్కూల్ బిల్డింగ్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆదివాసి గిరిజన విద్యార్థులకు స్కూల్ బిల్డింగ్ కొరకు 2022 లో అగ్ని ప్రమాదానికి గురైనా 32 కుటుంబాలు ఉంటే అందులో 15 మందికే ఇందిరమ్మ ఇంల్లు ఇచ్చినారు మిగతా 17 మంది అగ్ని బాధితులకు కూడా ఇందిరమ్మ ఇంల్లు ఇవ్వాలని శనగకుంట గ్రామంలో నిరుపేదలైన అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని మంత్రి సీతక్కని కోరిన మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండలం అధ్యక్షుడు తాటి నాగరాజు, మన్య సీమ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలేం సుధాకర్, మన్యసీమ జిల్లా ఉపాధ్యక్షులు ఆక తిరుమలరావు, గ్రామ పెద్దలు తోలేం వెంకన్న, ఎట్టి రవీందర్ పాల్గొన్నారు.

## పలు వార్డుల్లో డ్రైనేజీ పనులను పరిశీలించిన

**ప్రజాపక్షం/ఏటూరునాగారం:**ఏటూరునాగారం మండల కేంద్రం లోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఏటూరునాగారం మండల కేంద్రం లోని పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వీధుల్లోని డ్రైనేజీ వ్యవస్థను మరియు ఇతర స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా డ్రైనేజీ కాలువల నిర్వహణ నిరంతరం కొనసాగాలని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆయన సంబంధిత అధికారులకు, నాయకులకు సూచించారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు కాకులమర్రి ప్రదీప్ రావు గారు, తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, బట్టు గోపి, పెద్ద బోయిన బాలకృష్ణ, ఇతర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మవార్ల ఆశీస్సులతో ప్రజలందరూ సుభీక్షంగా ఉండాలి



**ప్రజాపక్షం/ సంగెం :**మండల పరిధిలోని బాలు నాయక్ తండాలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. గ్రామ సర్పంచ్ బాదావత్ నరసింహ నాయక్ గృహంలో అత్యంత వైభవంగా నిర్వహించిన జగదాంబ, దుర్గామాత పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ పవిత్ర వేడుకకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**భక్తిభావంతో మార్మోగిన తండా..**

గిరిజన ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ సర్పంచ్ నరసింహ నాయక్ కుటుంబ సభ్యులు ఈ పూజా కార్యక్రమాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా, కన్నుల పండువగా నిర్వహించారు. పచ్చని తోరణాలు, బంధుమిత్రుల కోలాహలంతో సర్పంచ్ గృహం ఆధ్యాత్మికతతో కళకళలాడింది. తండాలోని మహిళలు, యువకులు, పెద్దలు ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## అబద్దాల ముఖ్య మంత్రిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఆదరణ తగ్గిపోయిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో గండ్ర వెంకటరమణా రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చరిత్రలో ఇంత ప్రజా ధరణ కోల్పోతున్న ముఖ్య మంత్రినీ ఇంత వరకు చూడలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాలు నచ్చక, ముఖ్య మంత్రి కక్ష్య సాధింపు చర్యలతోనే జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరారన్నారు. జగిత్యాలలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసిఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి గులాబీ కండువా కప్పుకోవడం తో ముఖ్య మంత్రికి భయం మొదలైందని అన్నారు..అందుకే హడావిడి గా సీఎం కాళేశ్వరం పర్యటన చేశారని గండ్ర ఎద్దేవా చేశారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతదని, సొంత నియోజకవర్గం కొడంగల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిపాజిట్ కూడా కోల్పోతాడని జోస్యం చెప్పారు. అబద్దాలు చెప్పే ముఖ్య మంత్రిని ప్రజలు నమ్మె పరిస్థితి లేదని, చరిత్రలో ఇంత త్వరగా ప్రజా ధరణ కోల్పోతున్న సీఎంను చూడడం ఇదే మొదటి సారి అన్నారు.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు ఆనందంగా ఉన్నారని ,కాంగ్రెస్ పాలనలో రైతులు హరిగోసలు పడుతున్నారన్నారు.అన్నదాతలకు పెట్టుబడి సాయం ముట్టుబడిగా అందుతుందని ఆరోపించారు. . ఇప్పటికైనా ప్రజల మధ్య తిరుగుతే కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఎంత ఉందో ముఖ్యమంత్రి కి అర్థమవుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లా కేంద్రాన్ని ఎడ్యుకేషన్ హాబ్ గా ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జయశంకర్ జయశంకర్ సార్ పేరు తో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు మారేపల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వికేసి విముక్త చిరుతల పార్టీ తెలంగాణ రాష్ట్ర యూత్ అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది.ఈసందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు మరపల్లి మల్లేష్, వికేసి యూత్ రాష్ట్ర అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ లు మాట్లాడుతూ.. భూపాలపల్లి జిల్లాలో సమృద్ధిగా వనరులు ఉన్న వెనుకబడి పోతావుందని, పాలకుల నిర్లక్ష్యం మూలంగా విద్య, వైద్యం అందని ద్రాక్షలా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లాలో పారిశ్రామికంగా బొగ్గు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులను ఆదుకోవడంలో పాలకుల విఫలమయ్యారని ఆరోపించారు. ఈ జిల్లాలో విద్యారంగానికి పెద్దపీట వేసి కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకొని నిరుపేద విద్యార్థుల కోసం పై చదువుల కోసం జయశంకర్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేయాలని పాలకులను డిమాండ్ చేస్తా ఉన్నాం. నేటి నుంచి యూనివర్సిటీ కోసం ఉచిత కోచింగ్ సెంటర్ల కోసం జిల్లాను ఎడ్యుకేషన్ హబ్ గా ఏర్పాటు చేసేంతవరకు ప్రతిరోజు ఉద్యమాలు జరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లాలో ఉన్న అధికార యంత్రం గానికి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. విద్యార్థి యువతీ యువకుల నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో అక్కల బాబు యాదవ్, యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు బోయ సదానందం, రాజమణి మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ మాట్లాడుతూ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నిన్న కాటారం మండలంలోని నస్తూరీపల్లి గ్రామంలో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు ఉత్సవాల సందర్భంగా రైతు భరోసా నిధులు విడుదల విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రైతన్నల పక్షాన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ కృతజ్ఞతలు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేందంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరుణాకర్ మాట్లాడుతూ, ప్రజా పాలన రైతు ఉత్సవాల బహిరంగ సభను విజయవంతం చేసినటువంటి భూపాలపల్లి జిల్లా రైతన్నలకు, కార్మికులకు కర్షకులకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ భువనసుందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోకిల లక్ష్మీ జిల్లా కార్యదర్శులు పరమేశ్వరి, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ అప్పల శీను, పార్టీ జిల్లా ఎన్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు మాట్టేవాడ సురేష్, వినోద్, విజయ భాస్కర్, నాగరాజు, సురేష్, కార్తీక్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**అంగన్వాడి సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ రాధిక అన్నారు.మంగళవారం మండలంలోని ఎడపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని ఆమే మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యత బాల్యారంభ దశ ,తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు.చిన్నారులను ప్రయివేటు పాఠవాలలకు పంపించకుండా అంగానవ్డీ కేంద్రాలను ఉపయోగిచుకుని తల్లి బిడ్డలతు,గర్భిణీఉ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు.పౌష్టికాహారం తీసుకుంటూ ,ఔరన్,క్యాల్షియం ట్యాబ్లేట్లు క్రమం తప్పకుండా తీసుకోవాలనిఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనివ్వాలని సూచించారు.అలాగే కిశోర బాలికలు అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పల్లిపట్టీలను క్రమం తప్పకుండా వాడి రక్త హీనతను నివారించుకోవాలని అన్నారు.అనంతరం ప్రీస్కూల్ అసెస్మెంట కార్డ్స్ పిల్లలకు అందించారు.ఈ సందర్భంగా గ్రాడ్యుయోషన్ డే నిర్వహించారు.అనంతరం సూపర్వైజర్ స్పందన మాట్లాడుతూ ప్రీస్కూల్ కార్యక్రమంపై తల్లిదండ్రులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రథమ్ ఫౌండేషన్ సమ్మయ్య,గ్రామ కార్యదర్శి,పాఠశాల ఉపాద్యాయులు,అంగాన్వాడీ టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణులు అత్మగౌరవ పోరాటాలకు సిద్ధం కావాలి

ప్రజాపక్షం/వాజేడు:తెలంగాణ నాయీబ్రాహ్మణ సంఘం వాజేడు మండల మహసభ మంగళవారం చెరుకూరు లో ముక్కెర నాగేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించరు. ఈ కార్యక్రమానికిముఖ్య అథిధి గా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జంపాల రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంఘాలు ఒకే సంఘంగా మారవలసిన సమయం ఆసన్నమైందిని అన్నారు. ఆదిపత్యాలకోసం సంఘాలను విభజించడానికి ఇది రాజకీయ పార్టీ కాదు అనేవిషయం అర్థం చేసుకోవాలని సూచించారు. హక్కులు, ఆత్మగౌరవ భవణాలు సాధించుకోక పోవడానికి కారణం కూడా అనేక సంఘాలుగా ఉండడమే అన్ని అన్నారు. ఐక్యం కావడానికి త్వరలో ములుగు జిల్లా కేందంగా జరిగే మహసభ వేధిక కావాలని అందకు అన్ని సంఘాల రాష్ట్ర నాయకులు సిద్ధం కావాలని కోరారు. సకలసామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటా అనే నినాదం తో ముందుకు సాగవలసిన అవసరం ఉంది అన్నారు. ఇంకా అనేక హక్కులు సాదించుకునే దిశగా పోరాటాలకు సిద్దంకావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిరిమర్తి మల్లికార్జున్, ముక్కెర నాగేశ్వరావు, ఎం.నాగేశ్వరావు, ముక్కెర రాజశేఖర్, ధాగం మధు, డి.రాంబాబు, యస్.వెంకటేశ్వర్లు, ఎం.సమ్మయ్య, యస్.అరుణ్, బి.శ్రీకాంత్, డి.విష్ణువర్ధన్ రావు, పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి




**ప్రజాపక్షం/భూపాలపల్లి :**ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ డిమాండ్ చేశారు. జయశంకర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవిపాటేలు మాట్లాడుతూ, తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న ఆర్టీసీ సమ్మెకు మద్దతుగా, టిఆర్పి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా టిఆర్పి పార్టీ సమ్మెలో పాల్గొంటుందని తెలిపారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కూడా టిఆర్పి పార్టీ ఆర్టీసీ సమ్మెకు పూర్తి మద్దతు ఇస్తుందని రవి పటేల్ స్పష్టం చేశారు.ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చేంతవరకు భూపాలపల్లిలో ఒక్క బస్సు కూడా డిపో నుండి బయటకు వెళ్లనివ్వమని హెచ్చరించారు. కార్మికులు తమ కష్టంతో ఆర్టీసీని నిలబెట్టుకుంటున్నారని, వారి న్యాయమైన 32 డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో, టిఆర్పి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపా ధ్యక్షుడు ఇనుగాల ప్రణయ్ రాజ్, మోటపోతుల సమ్మయ్య, కౌటం సురేందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం.. కేసు నమోదు

ప్రజాపక్షం/శివ్వంపేట : మతిస్థిమితం లేని మహిళ అదృశ్యమైన సంఘటన మండల కేంద్ర మైన శివ్వంపేటలో చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శివ్వం పేటకు చెందిన తాళ్ల విఠల్‌కు చెందిన మాదవ కూతురు తాళ్ల నాగరాణి (35) అనే మతిస్థి మితం లేని మహిళ ఈ నెల 20న మధ్యాహ్నం ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి సాయంత్రం వరకు తిరిగి రాలేదు. దీంతో కుటుంబీకులు బంధువుల వద్ద, తెలిసిన వారి వద్ద ఆరా తీసినా ఆచూకి లభించకపోవడంతో తాళ్ల నాగరాణి తండ్రి తాళ్ల విఠల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్టు పోలీసులు తెలిపారు.

## మన ఊరు మన బడిలో సర్పంచ్

పెద్ది కృష్ణమూర్తిగౌడ్

ప్రజాపక్షం/దేవరుప్పుల: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మన ఊరు మన బడి కార్య క్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఉపా ధ్యాయులతో కలిసి సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరి గింది. పిల్లల తల్లిదండ్రులను చైతన్యవంతం చే స్తూ ఉపాధ్యాయులతో కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అందించాలని, విద్యా వ్యవస్థపై పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వమన్నారు.ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించుటకు దరఖాస్తులు

ప్రజాపక్షం/జనగామ టౌన్: జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 24 నుంచి జూన్ 07 వరకు 14 సంవత్సరాలలోపు వయసు కలిగిన బాలబాలికలకు ప్రాముఖ్యత కలిగిన కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, వాలీబాల్, బాస్కెల్ బాల్, ఇతర క్రీడల నందు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి కోదండ రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించుటకు ఉత్సాహవంతులైన వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు, జాతీయ క్రీడాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

## కూరగాయల సాగులో చంద్రు తండా ఆదర్శం

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



ప్రజాపక్షం/టేక్మాల్: టేక్మాల్ మండలం చంద్రు తండాలో మంగళవారం కలెక్టర్ పర్యటించారు. అక్కడ సుమారు 256 మంది రైతులు సాగు చేస్తున్న లాభసాటి కూరగాయల పంటలను పరిశీలించి, రైతులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతు కష్టాన్ని నమ్ముకుని పనిచేస్తోందని, ‹‹రైతే దేశానికి వెన్నుముక" అనే నినాదానికి చంద్రు తండా నిదర్శనంగా నిలుస్తోందన్నారు. సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపుతూ టమాటా, కాకర, చిక్కుడు, సొరకాయ వంటి కూరగాయలను సేంద్రీయ ఎరువులతో పండించడం వల్ల నాణ్యత మెరుగవుతోందని తెలిపారు. రైతులే స్వయంగా మార్కెట్‌కు వెళ్లి తమ ఉత్పత్తులను విక్రయిస్తూ మంచి లాభాలు పొందుతున్నారని చెప్పారు. ప్రభుత్వం ద్వారా సబ్సిడీపై స్ప్రింక్లర్లు అందిస్తున్నామని, అలాగే వ్యవసాయ అధికారులు రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, సూచనలు అందించడం ద్వారా ఆర్థికంగా మరింత బలపడే అవకాశముందని వెల్లడించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ రంగంలో రైతులు కొత్త పద్ధతులను స్వీకరిస్తూ, సంప్రదాయ మూసలను విడిచిపెట్టి లాభాల బాట పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పంటల ప్రణాళిక రూపొందించి రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, సర్పంచ్ స్రవంతి సర్దార్, మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్,ఎఇఒ వినోద్, రైతులు పాల్గొన్నారు.

## 'అగ్రిటెక్ ఇన్నోవేషన్'లో హ్యాట్రిక్ విజయం



ప్రజాపక్షం/గజ్వేల్ : సిద్ధిపేట జిల్లా గౌరారం శివారులోని కావేరి యూనివర్సిటీ అగ్రిటెక్ ఇన్నోవేషన్, పరిశోధన, విద్యా ప్రతిభలో అగ్రస్థానాన్ని చాటుతూ మూడు ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకుంది. ఈ మేరకు మంగళవారం విజయాల పరంపర పుస్తకాన్ని వైస్ చాన్సలర్ డాక్టర్ ప్రవీణ్ రావు ఆవిష్కరించారు. కాగా ప్రైడ్ ఆఫ్ దినేషన్ అవార్డ్స్ 2025, కేంద్ర మంత్రి సంజయ్ సేత్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. అలాగే తెలంగాణలో ఉత్తమ విశ్వవిద్యాలయం అగ్రిటెక్ ఎక్సలెన్స్ అండ్ రీసెర్చ్ అవార్డును కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతుల మీదుగా, అలాగే ఉత్తమ ప్రైవేట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ అగ్రిటెక్ ఎక్సలెన్స్ అండ్ రీసెర్చ్ అవార్డును రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ విజయాల సందర్భంగా కేక్ కట్ చేసి విజయోత్సవం జరుపుకున్నారు. ఈ పుస్తకాన్ని డాక్టర్ విశ్వప్రకాశ్ బాబు రచించగా, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ప్రవీణ్ రావు విడుదల చేస్తూ మాట్లాడారు. ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ రంగంలో విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులకు ముఖ్యమైన శాస్త్రీయ ఆధారంగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీనివాసులు, డీన్లు డాక్టర్ ప్రతాప్ కుమార్ రెడ్డి, డాక్టర్ కొండ శ్రీనివాస్, డాక్టర్ సునీత మెహతా తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే ఆదర్శంగా తెలంగాణ ప్రభుత్వ పథకాలు

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రజాపక్షం/రఘునాథపల్లి: తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం శ్రీహరి తెలిపారు. మండలంలోని వెల్ది గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు, ఎంజీఎన్‌ఆర్జీఎస్, ఎస్డిఎఫ్ నిధుల కింద రూ.20లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను అదేవిధంగా ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే కడియం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ వెల్ది గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. వెల్ది గ్రామంలో తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన రెండేళ్లలో అంగన్వాడి భవనం, 18 ఇందిరమ్మ ఇండ్లు, 60 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను కలుపుకుని మొత్తంగా రూ.1కోటి 50 లక్షలు మంజూరు చేశానన్నారు. రఘునాథపల్లి నుండి వెల్ది మీదుగా అశ్వరావు పల్లి వరకు గల రోడ్డు నిర్మాణానికి రూ.14 కోట్ల 25 లక్షలతో ప్రతిపాదనలు పంపించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సింగిరెడ్డి సునీత శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజి, నాయకులు రవి, ఇంచార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏపీఎం స్వామి, జిల్లా నాయకులు క్రాంతి కుమార్, మహేందర్ రెడ్డి, నరేందర్, మండల అధ్యక్షుడు రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తా



ప్రజాపక్షం/కొడిపల్లి : పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తన వంతుగా పూర్తి సహకారం అందిస్తానని కొడిపల్లి సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ తెలిపారు మంగళవారం కొడిపల్లి ముదిరాజ్ సంఘంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని నిర్మాణం పూర్తి చేసి విగ్రహ ప్రతిష్ఠాపన చేసుకోవాల్సిందని ఇందుకుపూర్తి సహాయ అందిస్తానని తెలియజేశారు. అనంతరం సర్పంచ్ కృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్, వార్డు సభ్యులు గౌడ్, చర్ల ప్రశాంత్ రెడ్డి, మహేష్ రమేష్ నాయక్, గుడ్డంల శరత్ లను సంఘం పక్షాన సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు మటూరి శాఖయ్య, గ్రామ అధ్యక్షులు బుజరంపేట్ మల్లేశం, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు రాగుల భూమయ్య పటేల్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషోర్ గౌడ్, సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రసన, అక్షరాభ్యాసం



ప్రజాపక్షం/అల్లాదుర్గం: మండల పరిధిలోని కాగితంపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ లో భాగంగా అంగన్వాడి సూపర్వైజర్ నాగమణి ఆధ్వర్యంలో మంగళవారం పిల్లలకు అన్న ప్రసన, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ చిరుధాన్యాలతోనే సంపూర్ణమైన ఆరోగ్యం ఇమిడి ఉందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితం కొరకు మంచి పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, మునగ, బీట్రూట్, తదితర పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకుంటే రక్తహీనత తదితర రుగ్మతలు రాకుండా జీవితం ప్రశాంతంగా ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేణుక , హాస్పిటల్స్ సూపర్వైజర్ సుదర్శన్, అంగన్వాడి టీచర్ లక్ష్మి, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## శంకర జయంతి మహోత్సవం



ప్రజాపక్షం/గజ్వేల్ : ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో మంగళవారం శంకర జయంతి మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. సరస్వతీ పుత్రులు, వాస్తు సిద్ధాంతి, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు ఆది శంకరుడి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిద్ధాంతి చంద్రశేఖర శర్మ మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షకులు ఆదిశంకరాచార్యుడి బోధనలు ప్రతి ఒక్కరిని ఆధ్యాత్మిక భావన వైపు నడిపించినట్లు స్పష్టం చేశారు. నాస్తికత్వాన్ని రూపుమాపి సనాతన ధర్మం, వేద మార్గాన్ని ఆయన పునరుద్ధరించినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా జ్ఞాన పీఠాల స్థాపనతో భిన్నమైన ఆరాధనలు ఒకే పరమాత్మను చేరుతున్నట్లు ఆదిశంకరులు ప్రపంచానికి చాటి చెప్పినట్లు వివరించారు. శంకర జయంతి సందర్భంగా బ్రహ్మశ్రీ, సిద్ధాంతి చంద్రశేఖర శర్మను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

## 26న హైదరాబాదులోని ఇందిరా పార్క్‌లో ధర్నా

బహుజన రాజ్యం తీన్మార్ మల్లన్న తోనే సాధ్యం

పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్

మాధం రజిని కుమార్ యాదవ్

ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ : బహుజన రాజ్యం తీన్మార్ మల్లన్న తోనే సాధ్యం అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్ అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ హన్మకొండ జిల్లా ముఖ్య నాయకుల స్థాయి సమావేశం ఈరోజు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్ హాజరయ్యారు.తొలుత జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులకు సూచించారు.ఈ సందర్భంగా మాధం రజిని కుమార్ యాదవ్ మాట్లాడుతూ టిఆర్పి లో చేరిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు ఈనెల 26న హైదరాబాదులోని ఇందిరా పార్క్ లో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాల ఫీజు దోపిడీకి వ్యతిరేకంగా చేస్తున్న నిరసన కార్యక్రమానికి జిల్లా నుండి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ప్రతి నాయకుడు ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాడాలని సూచించారు తెలంగాణ రాష్ట్రంలో తీన్మార్ మల్లన్న నాయకత్వంలో బహుజన రాజ్యం ఏర్పడుతుందన్న విశ్వాసం వ్యక్తం చేసిన ఆయన అందుకోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు సాంప్రదాయ రాజకీయ పార్టీల బురదను అంటించుకోకుండా క్రమశిక్షణతో ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు అతి త్వరలోనే హన్మకొండ జిల్లా వ్యాప్తంగా మండల కమిటీల నియామకం పూర్తి చేయాలని జిల్లా కమిటీని ఆదేశించారు కొద్ది రోజుల్లోనే తెలంగాణలో జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల ప్రక్రియ మొదలవుతుందని పార్టీ నాయకత్వం మొత్తం ఈ ఎన్నికలను ఎదుర్కొనేందుకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.గ్రేటర్ వరంగల్ లో సగానికి పైగా డివిజన్లో పార్టీని సంస్థగతంగా నిర్మించామని గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు మల్లికార్జున శర్మ తెలిపారు.బీసీ ప్రభుత్వ ఉద్యోగుల లెక్కింపు ప్రక్రియ పూర్తి కావచ్చిందని వర్కింగ్ ప్రెసిడెంట్ పూజారి సత్యనారాయణ తెలిపారు.జిల్లాలో మహిళలు పార్టీలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని మహిళా అధ్యక్షురాలు బాలినే లక్ష్మీ అన్నారు.మే నెల రెండో వారం పూర్తయ్యే నాటికి హన్మకొండ జిల్లా పూర్తిస్థాయి కార్యవర్గం ఎంపిక తో పాటు మండల కమిటీల ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తామని జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు తెలిపారు.జూన్ 2 నుండి రాష్ట్రవ్యాప్తంగా పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న పాదయాత్ర మొదలవుతుందని ఆ యాత్ర విజయవంతం చేసేందుకు హన్మకొండ జిల్లా నాయకత్వం మొత్తం కలిసికట్టుగా పనిచేయాలని సమావేశంలో పాల్గొన్న మిగతా నాయకులందరూ సూచించారు.

## కాళేశ్వరం కాలువలోకి నిషేజ్ఞాలు

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** వేసవి సెలవుల సందర్భంగా సరదా కోసం కాలువలోకి వెల్లి మృత్యువాత పడుతున్న క్రమంలో జగదేవ్‌పూర్ ఎస్ఐ జె.కృష్ణారెడ్డి కాళేశ్వరం కెనాల్ వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలు చోటు చేసుకోకుండా అప్రమత్తం చేస్తున్నారు. ఇటీవల జగదేవ్‌పూర్ సమీపంలో ఈత కోసం కెనాల్‌లోకి వెల్లి ఇద్దరు మృతి చెందిన సంఘటన కలిచి వేయగా, స్థానిక పోలీసులు ప్రమాదాల నివారణకు మంగళవారం కాళేశ్వరం కెనాల్ గాట్‌ల వద్ద ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. జగదేవ్‌పూర్ పరిధిలో కెనాల్‌లో స్నానాలు చేయడానికి పూర్తిగా నిషేదించినట్లు స్పష్టం చేశారు. ప్రజలు తమ ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకోని పోలీసు శాఖ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే చింత- ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం / సంగారెడి:** సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జన్మదిన వేడుకలను సదాశివపేట లో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి జహిరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, హాజరై ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌తో కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సేవలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చూపుతున్న నిబద్ధతను ప్రశంసిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ సహా పలువురు ప్రజాప్రతినిదులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కొండాపూర్‌లో

**ప్రజాపక్షం / కొండాపూర్ :** సంగారెడ్డి నియోజకవర్గ శాసన సభ్యులు చింతాప్రబాకర్ పుట్టిన రోజు సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే చింతా ప్రబాకర్ కేక్ కట్ చేయించి గజమాల తో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు విఠల్ , ప్రధాన కార్యదర్శి, గోవర్ధన్ రెడ్డి నాయకులు నగేష్ ముదిరాజ్ , రుక్మోద్దీన్ , పాండురంగం , అమరేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి శ్రీదర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు ,మాజీ సర్పంచులు ,ఎంపిటీసీలు కార్యకర్తలు సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తె లిపారు.

## నేడు ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే పర్యటన..

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**నర్సింహులపేట మండలంలో బుధవారం ప్ర భుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ పర్యటించనున్నట్లు కా ంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్ తెలిపారు.ఉదయం మండలంలోని వంతడపలలో పీఎసీఎస్ కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరుగుతుందన్నారు.అలాగే మ ండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందిస్తారని అనంతరం ముంగిమడుగు శివారు రామన్నగుడెం,నర్సింహాపురంబంజర,ఫకీర తండా,గోల్ బోడ్క తండా జీపీలకు సంబంధించిన దాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు.



## ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించండి

**ప్రజాపక్షం/ములుగు:**వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి రాధిక గారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది ప్రభుత్వ పాఠశాల లు బలోపేతం కావాలనే ధృఢ సంకటల్పంతో ఈ మాసం 23 నుంచి ప్రభుత్వ పాఠశాలలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవులనే ప్రకటించినందున వచ్చే విద్యా సంవత్సరం జూన్ నుంచి జరిగే కార్యక్రమంలో భగంగా ఈ రోజు విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలే ముద్దు ప్రైవేట్ పాఠశాలలు వద్దు డబ్బులు ఎందుకు దండగా ప్రభుత్వ పాఠశాలలు ఉండగా మన ఊరు మన బడి మనదే బాధ్యత అనే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్య




క్రమంలో ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు డి కిరణ్ కుమార్ ఫెరోజ్ సంధ్యా రాణి కిషోర్ చెన్నకేశవరావు స్వప్న సుమలత సీ ఆర్పీ కుమార్ పాద్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విప్లవ పోరాటమే సమ సమాజ స్థాపనకు మార్గం

**ప్రజాపక్షం/ తొర్రూరు :** విప్లవ పోరాటమే సమ సమాజ స్థాపనకు మార్గమని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు అన్నారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డులో రష్యా విప్లవ సారధి లెనిన్ జయంతి, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. న్యూడెమోక్రసీ జెండాను ఆవిష్కరించిన అనంతరం పార్టీ పోరాటాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ భూస్వామ్య, సామ్రాజ్యవాద, పెట్టుబడిదారి సంస్కృతులు ప్రజల జీవితాలను దుర్భరం చేస్తున్నాయని చెప్పారు. వాటికి వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ ప్రజా ఉద్యమాలను




సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ నిర్మిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాటోతు హేమ, గుగులోతు శ్రీను, గుగులోతు సోమ్లా, భూక్య రవి, భూక్య దేవోజీ, రాము, బొజ్జ వెంకన్న, ధన్‌సింగ్, గుగులోతు యాకు, మల్లయ్య, సురేశ్, యాకాంబ్రం, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వారోత్సవాలకు ఘన శ్రీకారం

**ప్రజాపక్షం / సంగారెడ్డి :**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యకమంలో సంక్షేమ వారోత్సవాలకు జిల్లాలో శ్రీకారం చుట్టారు. మొదటి రోజులలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని వెల్ఫేర్ విద్యాసంస్థల్లో వంటశాలలు (కిచెన్లు) భోజనశాలలు ,హాస్టల్ గదులు శానిటేషన్ ప్రాంతాల్లో సమగ్ర శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా స్థాయి అధికారులు సంబందిత శాఖల అధికారి బృందాలు , విద్యాసంస్థలను ప్రత్యేక్షంగా సందర్శించి పరిశుభ్రత హైజీన్ ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం తయారీ విధానం, నిల్వ సౌకర్యాలు, తాగునీటి పరిశుభ్రత ,వంటశాలల నిర్వహణ, మరుగుదొడ్ల శుభ్రత వంటి అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయా అధికారులు వంటశాలల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని , ఆహార పదార్థాల నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ,హాస్టల్ పరిసరాల్లో శుభ్రతను ప్రతిరోజు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే విద్యార్థుల ఆరోగ్యాన్ని దృ



ష్టిలో ఉంచుకొని తాగునీరు, శానిటేషన్ సదుపాయాలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. జిల్లాలోని అన్ని సంక్షేమ విద్యాసంస్థల్లో ఇదే తరహా కార్యక్రమాలు కొనసాగుతూ వారోత్సవాల షెడ్యూల్ మేరకు ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అదికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు చట్టాలపై అవగాహన అవసరం

**ప్రజాపక్షం / సంగారెడ్డి :**బాల్య వివాహాల నిర్మూలనకు చట్టాలపై అవగాహన అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య అన్నారు. హత్నూర గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆద్వర్యంలో మంగళవారం బాల్య వివాహ చట్టంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య మాట్లాడుతూ పిల్లల హక్కులు భద్రత కోసం ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముఖ్యంగా బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి గ్రామాలను బాల్య వివాహ రహిత గ్రామాలుగ తీర్చిదిద్దాలని పిలుపు నిచ్చారు. పోక్సో చట్టం ( POCSO Act) ద్వారా బాలలపై జరిగే లైంగిక నేరాలకు కఠిన శిక్షలు అమలు అవుతున్నాయని వివరించారు. అలాగే డోమెస్టిక్ వైలెన్స్ చట్టం ద్వారా కుటుంబంలో మహిళలు ఎదుర్కొనే హింసకు చట్టపరమైన



రక్షణ లబిస్తుందని తెలిపారు. సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ వేదింపులు ,ఆన్లైన్ మోసాల పట్ల మహిళలు యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఏదైన న్యాయ సహాయం అవసరమైతే జిల్లా న్యాయ సేవాదికార సంస్థ సంగారెడ్డి కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హత్నూర పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ ,గ్రామ సర్పంచ్ ,పంచాయతీ కార్యదర్శి గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున దేవస్థానానికి రూ.15 లక్షల విరాళం..

**ప్రజాపక్షం/కొమురవెల్లి:**రంగారెడ్డి జిల్లా బాలపూర్ మండలంలోని బడంగ్‌పేట్ మున్సిపాలిటీకి చెందిన వొంగురు అనితసత్యనారాయణ యాదవ్ దంపతులు కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానానికి మంగళవారం 15 లక్షల రూపాయల విరాళాన్ని చెక్కు రూపంలో ఆలయ ఏఈవోలు బుద్ది శ్రీనివాస్,రావుల సుదర్శన్‌లకు అందజేశారు.ఆలయం వద్ద నూతనంగా నిర్మాస్తున్న వంద గదుల సత్ర నిర్మాణంలో భాగంగా తమ వంతుగా ఒక సత్రానికి అందించి భక్తిని చాటుకున్నారు.ఈ సంధర్భంగా వారికి స్వామి వారి శేష వస్త్రం,ప్రసాదం,చిత్రపటాన్ని అందించి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున్,ఆంజనేయులు,మనోహర్,పర్యవేక్షకులు చంద్రశేఖర్,జూనియర్ అసిస్టెంట్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు నేతన్న భరోసా తొలి త్రైమాసికం రూ. 97,500ల చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం / సంగారెడ్డి :**నేతన్న భరోసా పథకంలో బాగంగా మంగళవారం రోజున సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం నందు అడిషనల్ కలెక్టర్ పాండు చేతుల మీదుగా జిల్లా లోని 31 మంది చేనేత కార్మికులకు తొలి త్రైమాసికంకు సంబందించిన రూ. 97,500/ల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సహాయ సంచాలకులు హాబిబ్ వెంకట రావు చేనత ,జౌటీ సహాయ శాఖ అభివృద్ధి అదికారి ప్రశాంత్ చేనేత , జౌలిశాఖ కార్యాలయ సిబ్బంది షరీఫ్ ,జోగిపేట ,నారాయణ ఖేడ్, చేనేత సంఘాలకు సంబందించిన చేనేత ,అనుబంధ కార్మికులు పాల్గొనడం జరిగింది. మా యొక్క చేనేత సహకార సంఘం కార్మికులకు ఇట్టిప్రయోజనం కల్పించిన ముఖ్యమంత్రి వర్యులు రేవంత్‌రెడ్డికి మంత్రి దామోదర్ రాజనర్సింహ కు మా యొక్క సంఘం తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లుగా సంఘ అద్యక్షులు వర్కల అశోక్ తెలియచేయడం జరిగింది.

## టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు గోడ పత్రిక ఆవిష్కరణ..

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు గోడ పత్రికను ఎంఈవో రామ్మోహన్‌రావు,సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఆవిష్కరించారు. సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ఈ నెల 30న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం రాష్ట్ర విద్యా సదస్సు జరుగుతుందని ఈ సదస్సులో భాగంగా ప్రోపెసర్లు, వక్తలు హరగోపాల్,కాశీంలు పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు.ఈ సదస్సుకు టీపీటీఎఫ్ నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు క్రాంతికుమార్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సురేష్, వేణుగోపాల్ ,మోహన్, శేఖర్, పద్మావతి, రవికుమార్, చంద్రకళ, రాజు, పూర్ణచందర్ ,శ్రీనివాస్ రెడి ,మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభలను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/గూడూరు:**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర స్థాయి మూడవ మహాసభలను విజయవంతం చేయాలని పోడు భూముల సాధన కమిటి జిల్లా కార్యదర్శి నక్క సైదులు రైతులకు పిలుపునిచ్చారు.గూడూరు మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సంఘం సమావేశం అద్దూరి బ్రహ్మాచారి అధ్యక్షతన జరిగింది.ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై సైదులు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 23 24 25 తేదీలలో మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈపరిస్థితుల వల్ల రైతులు తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు.దేశానికి వెన్నెముకగా భావించే రైతుల సమస్యలపై రాజకీయ నాయకులు మాటలకే పరిమితమవుతున్నారని రైతులకు ఇచ్చిన హామీల అమలులో కనిపించగం లేదని ఆయన విమర్శించారు.ప్రభుత్వాలు రైతుల జీవితాల్లో మార్పు కనిపించడం లేదన్నారు.రైతులు కష్టపడి పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని మధ్యవర్తులు తక్కువ ధరలకు పంటలను కొనుగోలు చేస్తూ రైతులను నష్టపరుస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈసమావేశంలో చారి మల్లేష్ వెంకన్న యాకన్న లక్ష్మణ్ తదితరులు పాల్గోన్నారు.

## ఐకెపి కేంద్రాలలో వరి ధాన్యం కొనుగోలు వెంటనే ప్రారంభించాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** జిల్లాలోని ఐకేపీ కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని, రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని చినన రాంచర్ల, బచ్చన్నపేట ఐకేపీ కేంద్రాలను సీపీఎం మండల కమిటి ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ వరి కోతలు సుమారు 15 రోజుల క్రితం నుండి కోతలు కోసి ఐకేపీ కేంద్రాలలో వడ్లను పోసి రైతులు 15 రోజులు గడిచినా వడ్లను ప్రభుత్వం కొనకపోవడం రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటి సభ్యులు రాజు, సుధాకర్, అశోక్, నాగరాజు, బాలనరసయ్య, కనకయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి ఉంటే మొక్కజొన్న కొనుగోలు ప్రారంభించాలి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** తెలంగాణలో తీవ్రమైన ఎండలు ఉన్న నేపథ్యంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేసి మొక్కజొన్న వడ్లను కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాం రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే కొనుగోళ్లు చేపట్టి ఆలస్యం చేయకుండా మొక్కజొన్న, వడ్లను మిల్లులకు తరలించాలని లేనిపక్షంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేతృత్వంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పల్లా సుందర్ రాంరెడ్డి హెచ్చరించారు.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తిమ్మంపేట సర్పంచ్ రాకేష్, రఘునాథపల్లి సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య అన్నారు. తిమ్మంపేట, రఘునాథపల్లి గ్రామంలో గ్రామ రైతులతో కలిసి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఐకేపీ ద్వారా మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేసినట్లు వారు తెలిపారు. రైతులు పండించిన వరి ధాన్యం ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2389 క్వింటాకు చెల్లిస్తుందని, అలాగే బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2369 నేరుగా రైతు అకౌంట్‌లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సీసీ పరుశరాములు, కుమారస్వామి, గ్రామ ఉప సర్పంచ్ మరి సుధీర్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు, పంచాయితి కార్యదర్శి కె రాజు, గ్రామ అభివృద్ధి చైర్మన్ కీసరి భూపాల్‌రెడ్డి, నాయకులు కృష్ణమూర్తి, రాజశేఖర్, రాణి, అరుణ, సునీత, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వయించేందుకు దరఖాస్తులు

**ప్రజాపక్షం/జనగామ:** జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 24 నుండి జూన్ 07 వరకు 14 ఏళ్ల లోపు బాలబాలికలకు కబడ్డి, ఖోఖో, అథ్లెటిక్స్, వాలీబాల్, బాస్కెట్ బాల్‌తర క్రీడలలో శిక్షణ శిభిరాలు నిర్వయించేందుకు ధరఖాస్తులు చేసుకోవాలని జిల్లా యువన, క్రీడల అధికారి కె కోదండరాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వేసవి క్రీడా శిక్షణ శిభిరాలు నిర్వహించుటకు ఉత్సాహవంతులైన వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు, జాతీయ క్రీడాకారుల నుండి ధరఖాస్తు తీసుకోవాలని కోరారన్నారు. పట్టణ ప్రాంతాల్లో వేసవిఇ క్రీడా శిక్షణ శిభిరాలను నిర్వహించుటకు విసి,ఎండి, ఎస్ఎటజి, హైదరాబాద్ వారు సూచించిన ఫీజు చెల్లించి క్రీడాకారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్యానరు. జిల్లాలోని ఉత్సాహవంతులైన వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు,జాతీయ క్రీడాకారులు నిర్వయించదలిచిన క్రీడా వివరాలు తెలియజేస్తూ పూర్తి వివరాలలో ఈనెల 23 లోపు ఐడిఓసి రూ నెంబర్ ఎస్ 15లో ధరఖాస్తు ఫారం అందజేయాలన్నారు.

# రైతులకు ఇబ్బందులు కల్పించకుండా, కాంటాలను నిర్వహించాలి

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** రైతులకు ఇబ్బందులు కలవకుండా, మొక్కజొన్నల వద్ద ఏర్పాటుచేసిన , రైతులకు ఇబ్బంది కల్పించకుండా, కాంటాలను, నిర్వహించాలని, జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మండలంలోని కుందారం గ్రామంలో, ప్రభుత్వం చే ఏర్పాటుచేసిన, మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా, మంగళవారం, జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సందర్శించారు. రైతుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు, మొక్కజొన్న కేంద్రం వద్ద నిలువ ఉండకుండా, కాంటాలు నిర్వహించి, గోదాముకు తరలించాలని అధికారులకు సూచించారు, మొక్కజొన్న కల్లాల వద్ద నిల్వకుండా, ఎప్పటికప్పుడు తరలించేందుకు ప్రయత్నం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూకట్ల రాజు, సిసి శ్రీకాంత్ రెడ్డి, గ్రామ ప్రజలు, అంత గల్ల రామచందర్, వంగ వంగ నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు



**ప్రజాపక్షం/పర్వతగిరి :** పర్వతగిరి మండలం పరిధిలోని చెరువుముందు తండా (సీకే తండా)లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని మరింత ఘనతపరిచారు. ఎమ్మెల్యే రాక సందర్భంగా తండా వాసులు సంప్రదాయబద్ధంగా మంగళ హారతులు, డోలు వాయిద్యాలు, పూలమాలలతో అట్టహాసంగా స్వాగతం పలికారు. గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమాన నాయకుడికి ఆత్మీయ స్వాగతం పలికారు.అనంతరం నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగరాజు గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తండా ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలు సమాజాన్ని ఏకం చేసే శక్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. బొడ్రాయి ప్రతిష్టాపన వంటి ఆచారాలు కేవలం పూజా కార్యక్రమాలు మాత్రమే కాకుండా, మన సంస్కృతి, వారసత్వానికి ప్రతీకలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు యువతలో సాంప్రదాయ విలువలపై అవగాహన పెంచుతాయని వివరించారు.అదేవిధంగా తండా ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తాగునీరు, రహదారులు, విద్య, ఆరోగ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, చెరువుముందు తండా సహా పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. తండా యువత విద్యలో, ఉపాధిలో ముందుకు రావాలని, గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తండా పెద్దలు, మహిళలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తం కార్యక్రమం భక్తి, ఉత్సాహం, ఆనంద వాతావరణంలో ఎంతో ఘనంగా జరిగింది

## జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో రెజోనెన్స్ ఆలిండియా రెండవర్యాంక్



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** దేశవ్యాప్తంగా నిర్వహించిన జేఈఈ మెయిన్ 2026 ఫలితాల్లో రెజోనెన్స్ వరంగల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అఖిల భారత ర్యాంకుల్లో ఎయిర్ విశేష విజయాలను సాధించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సక్సెస్ మీట్ లో రెజోనెన్స్ చైర్మన్ లెక్కల రాజిరెడ్డి తమ విద్యార్థులు సాధించిన అగ్ర ర్యాంకుల పట్ల ఆనందం వ్యక్తపరిచారు.విద్యార్థుల ర్యాంకులలో నానాల నాగ చైతన్య జనరల్ విభాగంలో ఎఐఆర్ 2,ఓబీసీ విభాగంలో ఎఐఆర్ 1,ఎఐఆర్ 228 సిహెచ్. సాయి వర్షిత్,ఎఐఆర్, 410 బిల్లా సాయినాథ్ రెడ్డి,ఎఐఆర్ 508 ఎ. రితిక, ఎఐఆర్ 777 పి. కార్తికేయ, ఎఐఆర్ 1278, ఎం.డి. అష్ హర్ ఇక్బాల్, ఎఐఆర్ 2572, ఆర్. జయంత్ ఎఐఆర్, 3239 జి. వర్ధిని, ఎఐఆర్ 3635 ఎస్. ఆకర్ష్, ఎఐఆర్ 5058 జె. హర్షిత్, ఎఐఆర్ 5635 వై. సాత్విక ఈ అద్భుత ర్యాంకులతో పాటు, రెజోనెన్స్ వరంగల్ కు చెందిన మరో 13 మంది విద్యార్థులు 99+ పర్సెంటైల్ సాధించి, దేశంలోని ప్రతిష్టాత్మక నిట్ లలో సీట్లు పొందే అర్హతను సంపాదించారు.ఈ విజయాలు విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, రెజోనెన్స్ వరంగల్ ఫ్యాకల్టీ బృందం యొక్క నిబద్ధతకు నిదర్శనం. సుదీర్ఘ అనుభవం, సిస్టమాటిక్ అకడమిక్ ప్లానింగ్, వ్యక్తిగత శ్రద్ధతో విద్యార్థులను అగ్రస్థాయికి చేర్చడం మా లక్ష్యం అని లెక్కల రాజిరెడ్డి అన్నారు.భవిష్యత్తులో కూడా ఇంతకుమించి అద్భుత ఫలితాలను సాధించేందుకు కట్టుబడి ఉన్నామని చైర్మన్ ధీమా వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో చైర్మన్ లెక్కల రాజిరెడ్డి, డైరెక్టర్స్ లెక్కల మహేందర్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, లెక్కల రమ్యారాజిరెడ్డి, అకాడమిక్ డీన్ బి.యస్.గోపాలరావు, అన్ని బ్రాంచిల ప్రిన్సిపల్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## రైతులు, మహిళలు డిసిసిబి బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండల కేంద్రంలో డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ 35వ నూతన బ్రాంచ్‌ను మంగళవారం సీఈవో వజీర్ సుల్తాన్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ డా. కడివం కావ్య, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం శ్రీహరి ఇద్దరు కలిసి వచ్చేసి నూతన బ్రాంచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. రైతులు, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఇటువంటి బ్యాంకింగ్ సేవలు ఎంతో దోహదపడుతాయన్నారు. బ్యాంకు సేవలను రైతులు, మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత పురోగతి సాధించాలని ఆమె కోరారు. గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్ డీసీసీబీ ఆర్థిక పరిపుష్టి కలిగిన సంస్థగా ప్రజాసేవలో, ముఖ్యంగా రైతు సేవలో ఉందంజలో ఉండడం సంతోషకరమన్నారు. నాబార్డ్ సహకారంతో డీసీసీబీ బ్యాంకులు మరింత బలోపేతం అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం చంద్రశేఖర్, డీఏవో చైతన్య రవి, తహశిల్దార్ రాజేష్ రెడ్డి, ఇంచార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్, టీసీసీబీ బ్యాంకు మేనేజర్ సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహంను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలి..

**ప్రజాపక్షం/నర్సింహులపేట:** మండలంలోని మోడల్ స్కూల్ వసతి గృహంను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని, స్టూడెంట్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోపో అధికారులకు సూచించారు. ప్రజాపాలన 99ప్రణాళికలో భాగంగా మండలంలోని మోడల్ స్కూల్ వసతి గృహంను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని గదులను పరిశీలించారు. విద్యా బోధన, హస్టల్ పరిశుభ్రతకు తీసుకుంటున్న చర్యల గురించి అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం స్టూడెంట్ల సంక్షేమం కోసం వసతి గృహాలను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. స్టూడెంట్లను ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని, వసతి గృహల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. ఆయన వెంట మండల ప్రత్యేక అధికారి శ్రీమన్నారాయణ, తహశీల్దారు రమేష్ మాము, ఎంపీడీవో రాధిక, ఎంపీవో కిన్నెర యాకయ్య స్కూల్ ప్రిన్స్‌పాల్ ఆనంద్ కృష్ణ ఉన్నారు.

## నిడిగొండ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** వరంగల్‌హైధరాబాద్ జాతీయ రహదారిపై నిడిగొండ సమీపంలోని పెట్రోల్ పంపు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని బైక్‌పై వెళుతున్న ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. దీనిపై స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నిడిగొండ గ్రామానికి చెందిన దామెర కుమార్ తన సొంత పనుల నిమిత్తం బైక్‌పై వెళ్లి వస్తుండగా జాతీయ రహదారి వద్దకు రాగానే గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు.